# ప్రకృతికి ప్రణమిల్లుదాం

నీడనిచ్చే చెట్టు.. రైతు నడిచే గట్టు
ఇప్పుడు గుట్టు చప్పుడు లేకుండా
ఊరికి దూరమవుతున్నాయి గుప్పెడు విత్తనాలతో
గంపెడు పంట పండే పొలాల్లో
హలాల జాడ కనబడడం లేదు
అపార్ట్మెంట్ల పంట కోసం.. రియల్ ఎస్టేట్ల బోర్డులు
అమ్మకాలరేట్లతో
ఆకర్షణ పథకాలతో
రంగురంగుల జెండాలతో రెపరెపలాడుతున్నాయి
ఒకప్పుడు
నేలంతా సతత హరితమై ఋతువులన్నీ క్రమం తప్పక
పలకరించి తొలకరించేవి ఇప్పుడు
మానవ తప్పిదాలతో నేలంతా వ్యర్థాల అనర్థమై
అకాల వర్షాలతో ఆకస్మిక విపత్తులతో
క్రమం తప్పి గర్జిస్తున్నాయి
మేలుకుంటావో.. కాలుష్యాన్నే కోరుకుంటావు
ఏదైనా నీ చేతుల్లోనే ఉంది నీ చేతల్లోనే ఉంది
అందుకే
ప్రకృతి రణావరణం కాకముందే
పర్యావరణ పరిరక్షణకై
ప్రకృతికి ప్రణమిల్లి
మొక్క నాటడం మన జన్మ హక్కని ప్రకటిద్దాం
మొక్క నాటి మొక్కు తీర్చుకుందాం
చేయి చేయి కలుపుదాం
పచ్చదనాన్ని పెంచుదాం
స్వచ్ఛతను చాటుదాం






**జి ఎన్ ఎల్ జి కాత్యాయని**

తెలుగు అధ్యాపకురాలు
శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాల
విజయవాడ.